# కాంగ్రెస్‌కు ఓటేస్తే కరెంట్ కష్టాలే..

- బీఆర్‌ఎస్‌లో చేరిన చంద్రధన గ్రామస్తులు
- కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్



గులాబీ కండువా వేసి చంద్రధన కాంగ్రెస్, బీజేపీ నాయకులను బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

తలకొండపల్లి, నవంబర్ 9: కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే కరెంట్ కష్టాలు తప్పవని పక్కరాష్ట్రంలో కరెంట్ కష్టాలు మనకూ తప్పవని ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ అన్నారు. తలకొండపల్లి మండలంలోని చంద్రధన గ్రామానికి చెందిన కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు చెందిన 80 మంది నాయకులు గ్రామ ఉపసర్పంచ్ సుధాకర్ ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ మాట్లాడుతూ.. గ్రామాలో ముఖ్యమంత్రి కేసీఆర్, బీఆర్‌ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్‌కు మద్దతుగా కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు రాష్ట్రంలో ఉన్న ప్రతి ఇంటికి చేరుతున్నాయని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ పార్టీని మరింత బలోపేతం చేయాలని కార్యకర్తలకు సూచించారు. గ్రామీణ ప్రాంతాలను మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని అన్నారు. రైతుబంధు, రైతుబీమా, ఎకరాకు 5వేల చొప్పున రెండు పంటలకు పెట్టుబడి సాయం, 24గంటల ఉచిత విద్యుత్, కల్యాణ లక్ష్మి, ఆసరా పింఛన్లతో పాటు రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ఏకైక ప్రభుత్వం అని అన్నారు. కార్యక్రమంలో మిషన్ భగీరథ రాష్ట్ర వైస్ చైర్మన్ వెంకటేశ్, రాములు, శ్రీరాములు, రామకృష్ణ, మల్లయ్య, బుచ్చయ్య, విజయ్, చందు, సాయిరెడ్డి, కుర్మయ్య, శివుడు, చెన్నయ్య, అశోక్, వినోద్, శేఖర్, యాదయ్య, శ్యాంసుందర్‌రెడ్డి, నరసింహగౌడ్, రామయ్య, అయ్యన్న, చెన్నయ్య, గణేశ్, రామకొండ, యాదగిరి, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

### ఎమ్మెల్యేతో కాంగ్రెస్ నేతల భేటీ

వెల్దండ నవంబర్ 9: మండలంలోని కాంగ్రెస్ నేతలు ఒక్కొక్కరిగా బీఆర్‌ఎస్‌లో చేరుతున్నారు. గురువారం వెల్దండలో కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రమోహన్‌రెడ్డి, సీనియర్ నాయకులు కానుగుల జోగయ్య, మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు ముదిగొండ రమేశ్ కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్‌తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ శ్రీవాస్‌రెడ్డి, కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం వారితో చర్చించి, బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానించారు. ఇందుకు వారు సానుకూలంగా స్పందించి, తమ అనుచరులతో కలిసి భారీ ఎత్తున బీఆర్‌ఎస్‌లో చేరుతామని ప్రకటించినట్లు తెలిపారు. కార్యక్రమంలో నారాయణపూర్ అంజీనాయక్, ఉప సర్పంచ్ నిరంజన్, నాయకులు చొక్కన్నపల్లి శ్రీనివాస్‌రెడ్డి, జంగిలి ఆనంద్, ప్రవీణ్ ఉన్నారు.

## లక్ష మందితో కేసీఆర్ సభ

- రాష్ట్రాన్ని అభివృద్ధి చేసిన ఘనత సీఎం కేసీఆర్‌దే
- రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్, బీఆర్‌ఎస్ ఇన్‌చార్జి శ్రీనివాస్‌రెడ్డి



మాట్లాడుతున్న గోలి శ్రీనివాస్‌రెడ్డి

వెల్దండ, నవంబర్ 9: కల్వకుర్తిలో ఈనెల 19న లక్ష మందితో కేసీఆర్ సభ నిర్వహించ తలపెట్టినట్లు రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్, కల్వకుర్తి అసెంబ్లీ ఎన్నికల ఇన్‌చార్జి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. గురువారం వెల్దండ బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ...రాష్ట్రాన్ని అన్నివిధాలా అభివృద్ధి చేసి, దేశంలోనే నెంబర్‌వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దిన ఘనత కేసీఆర్‌ది అన్నారు. దేశంలో అన్ని రాష్ట్రాల ప్రజలు కేసీఆర్ లాంటి సీఎంను కోరుకుంటున్నారని అన్నారు. ఇతర రాష్ట్రాల సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలను ఆదర్శంగా తీసుకుంటున్నాయన్నారు. కేంద్రం ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిని కొనియాడుతూ ఎన్నో అవార్డులు ఇచ్చిన విషయాన్ని ప్రతి పక్షాలు మర్చిపోవద్దన్నారు. 70 ఏండ్ల కాంగ్రెస్ పాలనలో తెలంగాణకు ఏం ఒరగబెట్టిందో చెప్పాలన్నారు. కల్వకుర్తిలో కారు గుర్తుకు ఓటు వేసి జైపాల్‌యాదవ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరా రు. కార్యక్రమంలో రైతుబంధు సమితి అధ్యక్షుడు భాస్కర్‌రావు, సర్పంచులు అంజి, అంజయ్య, ఉప సర్పంచ్ నర్సింహ ముదిరాజు, సింగిల్‌విండో డైరెక్టర్ శేఖర్‌ముదిరాజు, మాజీ సర్పంచ్ గోపాల్‌నాయక్, జైపాల్‌నాయక్, మాజీ ఎంపీటీసీ బీమయ్యగౌడ్, యూత్ అధ్యక్షుడు యాదగిరి, దేవేందర్, వెంకట్ ముదిరాజు, శ్రీశైలం , శ్రీను, ప్రసాద్, బాలకృష్ణ, బాలరాజు, రాజు ఉన్నారు.

### బాధిత కుటుంబానికి పరామర్శ



బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న మున్సిపల్ చైర్మన్ ఎడ్మసత్యం

వెల్దండ నవంబర్ 9: మండలంలోని రాచూర్ గ్రామంలో మాజీ సింగిల్ విండో డైరెక్టర్ శ్రీశైలం తల్లి అనారోగ్యంతో మృతి చెందారు. విషయాన్ని తెలుసుకున్న కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎడ్మసత్యం బాధిత కుటుంబాన్ని గురువారం పరామర్శించారు. పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబసభ్యులను ఓదార్చారు. అనంతరం కొట్ర గ్రామంలో నారమల్ల బాలరాజు అనే యువకుడు అనారోగ్యంతో మృతి చెందాడు. ఆ కుటుంబాన్ని వెల్దండ సింగిల్‌విండో డైరెక్టర్ శేఖర్ ముదిరాజు బాధిత కుటుంబాన్ని పరామర్శించి, రూ.2వేలు సాయం అందజేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు గోకమల్ల రాజు, జిల్లెల సర్పంచ్ జంగయ్య, ఏపీ మల్లయ్య, వెంకట్రావ్ పంతులు ఉన్నారు.

## ఊరూరా గులాబీజెండా జోరు

- ఇంటింటి ప్రచారంలో బీఆర్‌ఎస్ కార్యకర్తలు
- బొట్టుపెట్టి, కరపత్రాలు పంచుతూ ముందుకు



వెల్దండలో టిఫిన్ బండి వద్ద కారు గుర్తుకు ఓటేయాలని కోరుతున్న బీఆర్‌ఎస్ నాయకులు



వెల్దండ మండలం కొట్రలో కారు గుర్తుకు ఓటేయాలని కోరుతున్న జాతీయ బీసీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పెద్దయ్య యాదవ్

వెల్దండ, నవంబర్ 9: మండల కేంద్రంలోని ఆయా వార్డులో బీఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్‌కు మద్దతుగా గురువారం నాయకులు, కార్యకర్తలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా..గ్రామంలో ప్రజలతో కలిసి ఇంటింటికి తిరుగుతూ బీఆర్‌ఎస్ పార్టీ ప్రచార కర పత్రాలు పంచి పెట్టారు. కారు గుర్తుకు ఓటేయాలని కోరారు. హోటళ్లు, దుకాణదారులకు కలిసి కారు గుర్తుకు ఓటేయాలని కోరారు. కొట్ర గ్రామంలో మాజీ సర్పంచ్ జంగయ్యతో కలిసి జాతీయ బీసీ సంఘం రాష్ట్ర ఉపాద్యాక్షుడు పెద్దయ్య యాదవ్ ప్రచారం నిర్వహించారు. వ్యవసాయ పొలాల్లో రైతులను కలిసి కారుగుర్తుకు ఓటేయాలని కోరారు. ప్రజల సంక్షేమాభివృద్ధి కోసం జైపాల్‌యాదవ్‌ను భారీ మెజార్టీతో గెలుపించుకుందామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎంపీటీసీ నిరంజన్, ఉప సర్పంచ్ నిరంజన్, యాదగిరి, ఆనంద్, శంకర్, ప్రభాకర్, కృపానందం, రాము, అర్జున్, శేఖర్, రవి, బాలరాజు, చంద్రశేఖర్, వెంకటయ్య, ప్రసాద్, ఈదులపల్లి శ్రీనివాసులు, శ్రీకాంత్, రాజు, శివ, వెంకటయ్య, వెంకట్‌ముదిరాజ్, ఎంఎస్ గౌడ్, నిరంజన్‌గౌడ్, మల్లయ్య, బాలకృష్ణ, సాయిలు, కల్వకుర్తి యాదవ సంఘం నాయకులు తిర్పతయ్య యాదవ్, రుక్కయ్యయాదవ్ పాల్గొన్నారు.

## కేసీఆర్ పాలనలో అన్నివర్గాల సంక్షేమం

ఆమనగల్లు, నవంబర్ 9: సీఎం కేసీఆర్ పాలనలో అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు పారదర్శకంగా అందుతున్నాయని బీజేపీ, కాంగ్రెస్ పార్టీలను నమ్మితే నట్టేట ముంచుతారని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పోనుగోటి అర్జున్‌రావు అన్నారు. మండలంలోని కొత్తకుంట తండా, మంగళికుంట తండా, పాపర్లబోడు తండాలో బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జైపాల్‌యాదవ్‌కు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో వైస్ ఎంపీపీ అనంతరెడ్డి, రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు నారాయణ, ఎంపీటీసీ కుమార్, సర్పంచ్ శోభ, ఉపసర్పంచ్ జాన్యనాయక్, సత్యంయాదవ్, సుక్కమ్మ, చందునాయక్, లాలయ్య, పంతు, శ్రీనునాయక్, శ్రీనివాసరావు, వెంకటయ్య, బీమ్లానాయక్, బాలునాయక్, తిరుపతయ్య ఉన్నారు.

### ఆరో రోజు తొమ్మిది నామినేషన్లు

కల్వకుర్తి రూరల్, నవంబర్ 9: కల్వకుర్తిలోని ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో గురువారం ఆరో రోజు తొమ్మిది నామినేషన్లు అందాయని ఆర్వో శ్రీను తెలిపారు. బీజేపీ అభ్యర్థి ఆచారి తరపున ఆయన భార్య గీత, ప్రజాశాంతి పార్టీ నుంచి కట్ట జంగయ్య, డీఎస్‌పీ నుంచి అభ్యర్థి బూర్యానాయక్, ధర్మసమాజ్ పార్టీ వంకేశ్వరం రమేశ్, బీఎస్పీ నుంచి కొమ్మ శ్రీనివాసులు రెండు సెట్ల నామినేషన్లు వేశారు. స్వతంత్ర అభ్యర్థులుగా తగుళ్ల ఆంజనేయులు, పాండురంగయ్య నామినేషన్ వేశారు.

## హస్తం హామీలు నమ్మితే గోసపడతాం

కడ్తాల్, నవంబర్ 9: కాంగ్రెస్ నాయకులు చెప్పే హామీలను నమ్మితే గోస పడతామని సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీనర్సింహారెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని పలుకాలనీల్లో వార్డు సభ్యులతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి బీఆర్‌ఎస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలు, మ్యానిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. బడుగు, బలహీన వర్గాలు అభివృద్ధి చెందాలంటే బీఆర్‌ఎస్ పార్టీని గెలిపించుకోవాలని తెలిపారు. నియోజకవర్గంలో మరింత అభివృద్ధి సాధించాలంటే జైపాల్ యాదవ్‌ని గెలిపించుకుందామని సర్పంచ్ కోరారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ గ్రామాధ్యక్షుడు వెంకటేశ్, ఉప సర్పంచ్ రామకృష్ణ, వార్డు సభ్యులు నరేందర్‌రెడ్డి, గణేశ్‌గౌడ్, రామచంద్రయ్య, ఏఎంసీ డైరెక్టర్ లాయక్ అలీ, రైతుబంధు గ్రామాధ్యక్షుడు నర్సింహ, నాయకులు శ్రీను, నాగార్జున్, సత్యం, బాబులు, అంజి, శ్రీను, మధు ఉన్నారు.



ఇంటింటి ప్రచారంలో సర్పంచ్ లక్ష్మీనర్సింహారెడ్డి, నాయకులు

### నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం



అంజయ్య కుటుంబానికి ఆర్థిక సాయం అందజేస్తున్న ప్రజాప్రతినిధులు

కడ్తాల్, నవంబర్ 9: నిరుపేదలకు బీఆర్‌ఎస్ పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ వెంకటేశ్‌గుప్తా, ఉప సర్పంచ్ రామకృష్ణ అన్నారు. ఇటీవల మండల కేంద్రానికి చెందిన క్యామ అంజయ్య మృతి చెందాడు. గురువారం బాధిత కుటుంబాన్ని స్థానిక నాయకులతో కలిసి ప్రజాప్రతినిధులు పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుడు భార్య క్యామ కవితకి నాయకులు రూ.20వేలు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మీనర్సింహారెడ్డి, బీఆర్‌ఎస్ గ్రామాధ్యక్షుడు వెంకటేశ్, నాయకులు శ్రీను, రామచంద్రయ్య, కృష్ణయ్య, జంగయ్య, మహేశ్, జగన్‌యాదవ్, సత్యం, రవి, అంజి, సురేశ్, జంగయ్య పాల్గొన్నారు.